APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 04-02-2025 | సంపుటి : 15 | సంచిక : 199 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



అంగన్‌వాడీలకు కేంద్రం వాటా నిధులు ఇవ్వండి

2లో



కేసీఆర్‌కు లీగల్ నోటీసులు

2లో

## నమో వందే భారత్!



- త్వరలో దేశమంతా దాదాపు 100 రైళ్లు
- రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట
- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

2లో



# ఖేల్ ఖతం!

- ఉప ఎన్నికలకు సిద్ధంకండి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై



అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిం చారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్,

మిగతా 2వ పేజీలో...



## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు

2లో

## బీసీ నివేదిక రెడీ!



- కేబినేట్ భేటీలో ఆమోదం
- నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
- అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒక రోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2వ పేజీలో...

### ఇప్పటికైనా చెప్పొచ్చు!

- కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు
- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- వివరాలకు వచ్చిన అధికారులపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- మంత్రి పొన్నం

2లో



## బిసిల జనాభా తక్కువ చేసి చూపారు

**బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. వాస్తవ విరుద్ధంగా నివేదిక ఉందన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. భాజపా రాష్ట్ర

మిగతా 2వ పేజీలో...

## ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

- ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసిఓడియాలపై విమర్శలు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాం, ఛోటే మియాం' అని పేర్కొన్నారు.



వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు

మిగతా 2వ పేజీలో...



## కులగణన కాకి లెక్కలే!

- తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

2లో





## ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

- గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా
- రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్
- ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో

మిగతా 2వ పేజీలో...




## కుంభమేళాలో జన జాతర

- వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం
- మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు
- భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష

**ప్రయాగ్‌రాజ్ - నీలగిరివార్త :**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీ సంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో

మిగతా 2వ పేజీలో...

## ఫుట్‌పాత్‌పై జారిపడ్డ మేయర్



2లో



# త్వరలో దేశమంతా దాదాపు 100 రైళ్లు

**రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాలనుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం' అని కేంద్ర మంత్రి తెలిపారు.

# నేటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు.

# ఫుట్‌పాత్‌పై జారిపడ్డ మేయర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. ఫుట్‌పాత్‌పై నడుస్తుండగా ఒక్కసారిగా కాలు బెనికి కిందపడిపోయారు. వెంటనే పక్కన ఉన్న వాళ్లు ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయమైనట్లు మేయర్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. అసలేం జరిగిందంటే.. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని పలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ హెర్బల్ గార్డెన్‌లో చిల్డ్రన్ ప్లే పార్క్ ప్రారంభించారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ సుందరీకరణ పనులు, నాగార్జున సర్కిల్, సోమాజిగూడ జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించారు. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభోత్సవానికి వెళ్తూ నడుస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయారు.

# అంగన్‌వాడీలకు నిధులు పెంచాలి

**కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీని లూటీ చేసిన...

మొదటిపేజీ తరువాయి..

చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజీవ్రాల్ ఢిల్లీ ప్రజలకు అబద్దాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియా , ఛోటే మియా తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజీవ్రాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజీవ్రాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు. నదిలో కాలుష్యం వల్ల కటౌట్ చాలా దెబ్బ తిన్నదని వారు గ్రహించి దానిని ఎయిమ్స్‌లో చేర్పించవలసి వచ్చింది' అని షా వ్యంగ్యోక్తి విసిరారు. యమున నది తీరాన్ని మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని, ఢిల్లీ వాసులకు ఆయుష్మాన్ పథకం కింద ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తామని బిజెపి అగ్ర నేత వాగ్దానంచేశారు. కేజీవ్రాల్ ముఖ్యమంత్రి కావడానికి ముందు ఇల్లు, కారు లేదా భద్రత వంటి అధికారపూర్వక సదుపాయాలు వినియోగించుకోబోనని వాగ్దానం చేశారని ప్రజలకు ఆయన గుర్తు చేశారు, కానీ, 'ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కారు, భద్రత, బంగళా ఉపయోగించుకున్నారు, ఒక బంగళాతో సంతృప్తి చెందక ఆయన నాలుగింటిని కూలగొట్టి, డిజైనర్ పాలరాయి, రిమోట్ కంట్రోల్డ్ క్టర్గ÷న్లు. మోషన్ సెన్సర్ లైట్లు, బంగారు కమోడ్, రూ. 50 కోట్లు ఖరీదు చేసే తివాచీ, రూ. 15 కోట్లు విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్, రూ. 15 లక్షలు విలువ చేసే సోఫాతో 50 వేల చదరపు గజాల్లో 'అద్దాల మేడ' కట్టించుకున్నారు' అని షా ఆరోపించారు. సిసోడియాపై అమిత్ షా విరుచుకుపడుతూ, ఆ ఆప్ నేత విద్యను అలక్ష్యం చేశారని, దానికి బదులు ఢిల్లీలో ప్రతి మూల, మతపరమైన ప్రదేశాల సమీపాన కూడా మద్యం దుకాణాలు తెరిచారని ఆరోపించారు.

# బిసిల జనాభా తక్కువ చేసి చూపారు

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ' ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది. ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది. భారాసకు పట్టిన గతే త్వరలోనూ కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని పాయల్ శంకర్ అన్నారు.

# కులగణన కాకిలెక్కలే!

- తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**కరీంనగర్- నీలగిరివార్త :**
బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్‌ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెపారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కవ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం



చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామిక వాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ఎ÷-లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెపారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

# ఇప్పటికైనా చెప్పొచ్చు!

- కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు
- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# ఖేల్ ఖతం!

మొదటిపేజీ తరువాయి..




జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# బీసీ నివేదిక రెడీ!

మొదటిపేజీ తరువాయి..

విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగెసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.



# కుంభమేళాలో జన జాతర

మొదటిపేజీ తరువాయి..

పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

# ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గ్టటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు. ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

# కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హా జరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాస నసభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీ ఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 4-2-2025





## ఘనంగా పోస్ట్ మాస్టర్ సత్యనారాయణ పదవీ విరమణ వేడుక







సంస్థాన్ నారాయణపురం నీలగిరి వార్త ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధి లోని తెరట్పల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పని చేస్తున్న శ్రీ రామదాసు సత్యనారాయణ గారి పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో సాయంత్రం సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ స్టాఫ్ అందరు కలిసి మెమొంటో మరియు శాలువాలతో సత్కారం చేయడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డివిజన్ ఏపిఎం మెయిల్స్ శంకర్ నాయక్ విచ్చేసి వారికి సన్మానంతో పాటు వారు అసిస్టెంట్ పోస్ట్మాస్టర్‌గా చేసిన సేవలను కొని యాడారు. సత్యనారాయణ 46 సంవత్సరాలు చేసిన సేవలను మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక పోస్ట్ మాస్టర్ వెంకటేశ్వర్లు మరియు మేలువర్సిల్ నరసింహ విచ్చేశారు. శ్రీ సత్యనారాయణ ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్థానిక గ్రామీణ తపాల ఉద్యోగులు భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బల్లెం రామస్వామి, గంట్ల కృష్ణారెడ్డి, అలిసేరి చిరంజీవి, పాండు నాయక్, వెంకటరెడ్డి ,పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరో పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్.. పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి



కూకట్ పల్లి ఫిబ్రవరి 03 నీలగిరి వార్త

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 15 లోపే ఈ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు.కులగణనపై ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందింది అని ఈ నెల 4న అసెంబ్లీలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు అని ఆయన అన్నారు.రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి తొలి వారంలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని రేవంత్ రెడ్డి యోచిస్తున్నారని ఆయన తెలిపారు.పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని పొంగులేటి సూచించారు. అలాగే రాష్ట్రంలో అర్హులందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. రెండు లేదా మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇదిలాఉండగా.. రాష్ట్రంలో మొత్తం 12,845 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 1,13,328 వార్డులు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కులగణన కూడా పూర్తి చేసిన సంగతి తెలిసిందే.

## కామారెడ్డి జిల్లా మున్సిపల్ కమిషనర్‌గా రాజేందర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా రాజేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేసిన రాజేందర్ రెడ్డి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆయన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా డిసెంబర్ 19న మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్పందన నెల 10 రోజుల పాటు ఇక్కడ విధులు నిర్వర్తించి రంగారెడ్డి మెప్మా పీడీగా వెళ్లారు.

## కామారెడ్డి సబ్ జైలుని సందర్శించిన ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



సోమవారం కామారెడ్డి సబ్ జైలు ని డా: సౌమ్య మిశ్రా ఐపీఎస్, ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మరియు ఏం.సంపత్ డిఐజి ఆఫ్ ప్రిజన్స్ వరంగల్ రేంజ్ హైదరాబాద్, సింధు శర్మ ఐపీఎస్ ఎస్పీ ఆఫ్ కామారెడ్డి సబ్ జైలు కామారెడ్డిని సందర్శించారు. అందులో భాగంగా సబ్ జైల్ కామారెడ్డి నందు జైలులో ఖైదీల యోగక్షేమాలను భోజన వసతులు, న్యాయ సేవ, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో గార్డెనింగ్ నిర్వహణ పరిశుభ్రత బాగుందని అధికారులను అభినందించారు. పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చైతన్య రెడ్డి ఏఎస్పి ఆఫ్ కామారెడ్డి, సబ్ జైలు అధికారి ఆనందరావు (సూపరిండెంట్ ఆఫ్ సెంట్రల్ ప్రిజన్ నిజామాబాద్), సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి సిహెచ్ సంజీవరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- చకిలం రాజేశ్వర్ రావు. పీసీసీ అధికార ప్రతినిధి

దామాషా ప్రకారం రాష్ట్రానికి కేటాయింపులు లేవు ..

- అంజాద్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు
- కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం ...
- కక్కిరేణి శ్రీనివాస్
- జిల్లా చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ, నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మ దగ్ధం , నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రం నుండి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రానికి వాటాగా రావాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడాన్ని తప్పు పట్టారు. పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు, మూసీ పునరుజ్జీవానికి, మెట్రో రైలు విస్తరణకు, కొత్త రైల్వే లైన్ లకు, జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ జిల్లా ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది పూర్తిగా బిజెపి తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు. బిజెపి తమ మిత్రరాష్ట్రాలకు ఎక్కువ నిదులు కేటాయించి, సమీపం లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి ఎనిమిది మంది బిజెపి ఎం.పి.లు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని, కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని చకిలం రాజేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, బైరు శైలేందర్, దారావత్ వీరన్న నాయక్, కుమ్మరికుంట్ల వేణు, వేములకొండ పద్మ, బేగ్, జావేద్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, రుద్రంగి రవి, శబరీనాథ్, బచ్చలికూర శ్రీనివాస్, అన్నమయ్య రాము, ఇస్రార్ అహ్మద్, చెరుకు రాము, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లయ్య, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి శంకర్ రెడ్డి, గునగంటి సైదులు, రాపర్తి శ్రీనివాస్, పిడమర్తి ఉపేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు దివ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్ ఫన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో వసంత పంచమి

**పూజలో పాల్గొన్న 15 మంది చిన్నారులు**

**ఉచితంగా అక్షరాభ్యాసం ఉచిత అడ్మిషన్స్**

**విద్యార్థినీ విద్యార్థులకు వేద పండితులచే ఆశీర్వచనాలు**

**సంతోషాన్ని వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

**మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపాల్ బండారు నిచ్చల**




దేవరకొండ నీలగిరి వార్త

చదువుల తల్లి సరస్వతీ మాత కటాక్షం తమ చిన్నారులలో నిండుగా కలగాలని పతి తల్లిదండ్రులలో ఆకాంక్ష ఉంటుంది. విద్యాభ్యాసానికి పంపించే మొదటి అక్షరభ్యాస పూజ సరస్వతీ మాత ద్వారా నిర్వహిస్తారు. అలాంటి గొప్ప కార్యక్రమాన్ని దేవరకొండ పట్టణంలోని బచ్ ఫన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా బచ్ పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో సోమవారం ఉచిత అక్షరాభ్యాస ఉచిత అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులు సరస్వతీ మాత పూజా కార్యక్రమంలో పాల్గొని అతి పవిత్రమైన వసంత పంచమి రోజున వేద పండితుల ఆశీర్వచనలతో అక్షరాభ్యాస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ప్రిన్సిపాల్ బండారు నిచ్చల మాట్లాడుతూ పిల్లలలో మన సంస్కృతి సాంప్రదాయాల పూజా విధానాలను దైవభక్తి పెంపొందించడం కోసం భవిష్యత్తులో విద్యార్థులు మంచి స్థాయికి చేరుకోవాలని వాగ్దేవి సరస్వతీ మాత ఆశీర్వచనలు విద్యార్థుల అందరిపై ఉండాలని సరస్వతి మాత పూజా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తేదీ 3- 2- 2025 నుండి 8-2-25 వరకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థులకు ఫ్రీ అడ్మిషన్ ఫీజులో 20% రాయితీ మరియు స్పెషల్ గిఫ్ట్ ప్రతి ఒక్క విద్యార్థికి ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థులందరికీ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ అర్జీదారులు వారి సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు (80) ఫిర్యాదులు అందాయని తెలిపారు. భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు మంజూరు, సదరం సర్టిఫికెట్, తదితర సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని తెలిపారు.

ఎన్నికల కమీషన్ ప్రకటించిన శాశన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని, ఆయా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకమునకై ఉద్యోగుల వివరములు సమర్పించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ఏం.ఎల్.సి. ఎన్నికల మాడల్ కోడ్ వచ్చినందున ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార సామాగ్రి, రాజకీయ నాయకుల ఫోటోలు కలిగిన పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. త్వరలో ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని సూచన ప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- **హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం**
- **తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3

– కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం

కూసుమంచి : అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## శాసన మండలి నియోజక వర్గ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లను పూర్తిచేయాలి



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

శాసన మండలి నియోజక వర్గ ఎన్నికల నిర్వహణకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కోసం ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను అదనపు కలెక్టర్ తో కలిసి సందర్శించారు. శాసన మండలి సభ్యుల ఎన్నికల సందర్భంగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి మేరకు గదులను ఏర్పాటు చేయాలని, సి.సి.కెమెరాలు, పోలీసు బందోబస్తు వంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ జనార్ధన్, రోడ్లు భవనాలు శాఖ ఈఈరవిశంకర్, పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యిల గొంతుల సంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

### జిల్లా మాదిగ ఉద్యోగుల నాయకుడు తుప్పలి ఆనంద్ కుమార్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈనెల ఫిబ్రవరి 7వ తారీకు నాడు జరిగే మాదిగల సాంస్కృతిక డప్పుల ప్రదర్శనను ఎల్బీ స్టేడియం నుండి నెక్లెస్ రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు లక్షలాదిమంది మాదిగ బిడ్డలు తరలి రావాలని ఎట్టి కార్యక్రమం కు మాదిగ ఉద్యోగులను ముందుండి నడిపించడం జరుగుతుంది మేలుకోండి జాతి ప్రయోజనం కోసం కదలిరండి. హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్షల డబ్బుల గొంతుకల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీలకు అదేవిధంగా సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలని మాదిగ సామాజిక వర్గ యువకులకు ఉద్యోగస్తులకు పిలుపుని స్తున్నట్లు తుప్పరి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. 30 సంవత్సరాల ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానున్న తరుణంలో ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆ విజయంలో పాలు పంచుకోవాలని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ వేసుకొని కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు ఎలాంటి ప్రలోభాలకు పదవులకు లొంగకుండా వర్గీకరణ ఏకైక లక్ష్యంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని స్థాయికి తీసుకువచ్చిన ఘనత కృష్ణన్న కె దక్కుతుందని అలాంటి వ్యక్తికి మనమంతా బాసటగా నిలవాలని తెలిపారు. జై మాదిగ. జై జై మాదిగ జిల్లా మాదిగల ఉద్యోగుల సంఘం ప్రతినిధి తుప్పలి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

## గన్ మెన్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శంకర్ పల్లి మండలం బల్కాపూర్‌కు చెందిన ముత్తంగి శ్రీనివాస్ (28) వికారాబాద్ ఏఆర్ కానిస్టే బుల్ ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్ మెన్ గా పనిచేస్తున్నారు. కొండకల్ గ్రామం నుండి వెలిమెల వరకు తన బైక్ పై వెళుతుండగా, వెలిమెల తండా గ్రామం శివారు వద్దకు చేరుకోగానే, అకస్మా త్తుగా ఒక అడవి పంది రోడ్డుకు అడ్డంగా వచ్చింది. ఒక్కసారిగా శ్రీనివాస్ రోడ్డు పక్కన పడి గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు, ఈ..విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పటాన్చెరు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కి చేరుకు న్నారు, మీడియా సమావేశంలో మాట్లాడుతూ గన్ మెన్ నాతో సహితంగా ఉండేవాడు. నా దగ్గర గత నాలుగు సంవత్సరాలు నుంచి నా దగ్గర గన్ మెన్ పని చేస్తున్నాడు.. సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకు నేవాడు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే...

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై వివక్ష చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా



కూకట్ పల్లి ఫిబ్రవరి 3 నీలగిరి వార్త

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గరుడానగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా బోడ యాదగిరి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (పిబ్రవరి 3):

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని గరుడానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా బోడ యాదగిరి గౌడ్ ఎన్నికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు.కాలనీ నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా సిహెచ్.గాలయ్య,ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ ఉపేందర్,కోశాధికారిగా కె. లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులుగా పి.రంగారెడ్డి,కార్యదర్శిగా ఆర్. గణేష్ ,గౌరవ సలహా దారులుగా వి.రామాచారి,కమిటీ సభ్యులుగా బి. రాజు,ఎం.అంజలయ్య, ఈ తిరుపతి, యన్ .రామారావు ,కె అజయ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు బోడ.యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలిపారు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

శేరిలింగంపల్లి, నీలగిరి వార్త

నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. నగరంలో పలు వార్డులో సమస్యలు తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయుటకు జోనల్ లోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు సంబంధిత కార్పొరేటర్ లతో కలిసి శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, కాలనీలలో దీర్ఘకాలిక సమస్యల పై దృష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఇప్పటికీ వరకు సుమారు 15 వార్డులో లో పర్యటించి వివిధ సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం హాఫీజ్ పేట్ లోని పలు కాలనీలలో మేయర్ పర్యటించి



శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మేయర్ ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వెడల్పు, స్టామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నలగండ్ల చెరువులో సి అండ్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు అభివృద్ధికి సి ఎస్ ఆర్ పద్ధతిలో చేస్తున్న నేపథ్యంలో రాంకీ వాళ్ళు వ్యర్థాలను తీసుకొని పోవడం లేదని అందుకు వెంటనే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నవోదయ కాలనీ హౌసెవరేజ్ వాటర్, సెంట్రల్ యూనివర్సిటీ నుండి వరద నివారణకు చేపట్టే పనులను మేయర్ పరిశీలించారు.మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సి ఈ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్, డిసి ముకుందా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన పోలీస్ అధికారులకు సన్మానించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్.

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ లో జిల్లా పోలీస్ అధికారులు 7 పతకాలు సాధించడం జరిగింది.ఇట్టి అధికారులను జిల్లా ఎస్పీ .కె .నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యలయం లో అభినంధించడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి 7 పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉంది. ముందు ముందు వచ్చే పోటీలలో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున మరిన్ని పతకాలు సాధించాలి అని లక్ష్యం గా పెట్టుకోవాలని, విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గేమ్స్ , స్పోర్ట్స్ లలో నిత్యం పాల్గొనేటట్లు అలవాటు చేసుకోవాలని, గేమ్స్ , స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్ తో పాటు, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. అబ్దుల్ మన్సూర్ కనోయింగ్ లో వెండి పతకం, కె.స్వాతి హైజంప్ లో వెండి పతకం, టి.ప్రకాష్ బాక్సింగ్ లో కాంస్య పతకం, ఏ.శివ



దర్శన్ హై జంప్‌లో కాంస్య పతకం, ఎన్ శ్రీను, జి.శ్రీనివాస్‌లు టైక్వాండోలో కాంస్య పతకం, రవీందర్ స్విమ్మింగ్ లో కాంస్య పతకం సాధించడం జరిగింది. జిల్లా అధికారులు రెండు వెండి 5 కాంస్య పతకాలు మొత్తం 7 పతకాలు సాధించడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా వికారాబాద్ ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ ,, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పతకాలు సాధించిన పోలీస్ అధికారులు ఏ.శివ దర్శన్, అబ్దుల్ మన్సూర్, స్వాతి, ప్రకాష్, ఎన్.శ్రీను, రవీందర్, జి.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గాయకుడు స్వరశ్రీ డా. పెట్లు కొండల్‌రావు కు బెస్ట్ ఉమెనిటి 2025 అవార్డ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఉమెన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా వారి ఆధ్వర్యం లో మెగా లీగల్ సెమినార్ 2025 2 వ వార్షికొత్సవం కార్యక్రమం ఆదివారం నాడు ఏ ఎస్ రావు నగర్ కమ్యూనిటి హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు డి.సి.పి. రాందాస్, ఆల్ ఇండియా అడిషనల్ పోలీస్ ఉమెన్ రైట్స్ మెంబర్ అయ్యప్ప ఆర్యన్, అడ్వకేట్ మన పౌండేషన్ అధ్యక్షులు డా. చక్రవర్తి,ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్నారులుచే నృత్య ప్రదర్శణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామకుడు స్వరశ్రీ డా. పెట్లు.




కొండల్‌రావు పాడిన పాటకు విశేష స్పందన లభించింది. సంగీతా విభావరి విభాగంలో డా.పెట్లు కొండల్‌రావుకు బెస్ట్ ఉమెనిటి 2025 అవార్డు లభించింది.

## వరంగల్ బీసీ యుద్ధభేరి సమావేశంలో రాజ్యం మనది

### - రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వరంగల్ బీసీ యుద్ధభేరి విజయవంతం చేసిన బీసీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం మృత్తిదాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధ అని భూమన్న యాదవ్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

బీసీ యుద్ధభేరి బహిరంగ సభ వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో లో జరిగిన బీసీ జేఏసీ యుద్ధభేరి బహిరంగ సభకి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అయ్యారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలి అని రాజ్యాధికారం దిశగా బీసీలందరూ సమైక్యంగా నడవాలని అధిక జనాభా ఉన్న బీసీలు రాజకీయ రంగంలో ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ బీసీలను చిన్న చూస్తున్న అగ్రవర్గాలకు బుద్ధి చెప్పాలని బీసీ లందరూ ఏకమై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీల పేరుతో అది అగ్రవర్ణాలు అభివృద్ధికి ముందుకు వెళుతున్నారు బీసీలను అనుగదొక్కుతూ కాబట్టి బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా ముందుకు నడవాలని




ప్రతి ఒక్కరికి పేరుపేరునా సభ వేదిక సమక్షంలో పిలుపునిచ్చినారు ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న సభ సమక్షంలో బీసీ నాయకులందరి ఐక్యంగా ఉండి రానున్న ఎమ్మెల్సీ స్థానిక ఎలక్షన్లు ప్రతి ఒక్కరు బీసీలు పాల్గొని రాజకీయంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలంతా ఐక్యమై బీసీల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన గొంతులను గట్టిగా లేవనెత్తి బీసీల రాజ్యం సాధించుకోవాలని దీనికోసం ప్రతి బీసీ నాయకుడు ముందడుగు వేసి ప్రజలను మేలుకొలిపి బీసీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. రాజ్యం మనది రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు పాయవేనికి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

నీలగిరి వార్త ప్రతినిధి హుజూర్ నగర్ రూరల్

నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్, సంక్షేమ హాస్టళ్లలలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,0,1560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అల్బెండజోల్




మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిఇఓ అశోక్ డి డబ్ల్యూ నరసింహారావు ఏంటి ఈ పి డాక్టర్ నజియా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోదాడ జయమనోరి డి ఎస్ సి డి ఓ కే లత ఇండస్ట్రీ లవ్ యు సర్ సీతారాం పిడి మెప్మా 3 రేణుక మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్ రమాదేవి కోదాడ యాకుబ్ పాషా నేరేడుచర్ల కమిషనర్లు పాల్గొన్నారు.

## శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి సంబందించి వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో 106 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో కారుణ్య నియామకాలు, ఆపద్బంధువు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రైతు భరోసా, రుణ మాఫీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు, వ్యవసాయ , పశు సంవర్ధక శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, ఆర్డిఓ వాసు చంద్రలు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.

## తెలంగాణ జర్నలిస్టులకి మంత్రి పొంగులేటి శుభవార్త...



కూకట్ పల్లి ఫిబ్రవరి 03 నీలగిరి వార్త

తెలంగాణలోని అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసానిచ్చారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం నీలగిరి వార్త (పిబ్రవరి 3):

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల చూపిన వివక్ష కు నిరసనగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశానుసారం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొంగరా కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హజరై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రానికి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వీరి అసమర్థతకు నిదర్శనం అని అన్నారు.ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన ఈ ఎంపీలు గెలిచాక రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగపడలేకపోయారన్నారు. ముఖ్యమంత్రి మూసీని ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తుండగా, బీజేపీ నాయకులు కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోతున్నారు. మీరు ఇలాగే తెలంగాణను పట్టించుకోకపోతే, మీ చర్యలకు తెలంగాణ ప్రజలు దీటుగా సమాధానం చెబుతారని అన్నారు. త్వరలోనే తెలంగాణ సెగ ఢిల్లీకి తగిలేలా మా కార్యాచరణ ఉంటుంద" అని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నేతలు, వివిధ విభాగాల ప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఇతర కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్షడప్పుకులు వేలగొంతుల మహాసభవాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ %ఛ% ఎం.ఎస్. పి. మండల,జిల్లానాయకులు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 03

మునగాల:మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ %ఛ% ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు,గుడిపాటి కనకయ్యమాదిగ,లంజపల్లి శ్రీను మాదిగఆధ్వర్యంలో,లక్ష డప్పుకులు వేలగొంతుల,మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు, ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ %ఛ% ఎం. ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాత కోట్లనాగరాజు మాదిగ,లు మాట్లాడుతూ,వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చినహామీలు నిలబెట్టుకోవాలని, వారు అన్నారు, హైదరాబాదులో జరిగే లక్షడప్పులు వేలగొంతులమహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ని ఆవిష్కరించి మాట్లాడుతూ, వర్గీకరణ సాధించుటకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు ప్రతి ఒక్క మాదిగబిడ్డ సంకన డప్పుకు వేసుకొని హైదరాబాదులో జరగబోయే మహాసభకు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు,గత 30 సంవత్సరాలుగాసుదీర్ఘపోరాటం మేరకుతక్షణమేప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు వర్గీకరణ అమలుచేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీమండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ,మిట్టగనుపుల జగన్నాథం,మొలుగూరి వెంకటేశ్వర్లు,మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్, బరాకాత్ గూడెం గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, సీతానగరం గ్రామశాఖఅధ్యక్షులు పడిశాల వెంకటేశ్వర్లు, నారాయణగూడెం గ్రామశాఖఅధ్యక్షులు మిట్టగనపుల వీరబాబు, మీట్టగనుపుల శ్రీను, సూర్యపల్లి హుస్సేన్, చిట్టిబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి తెగులుకి నివారణ చర్యలు చేపట్టాలి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 03

మునగాల: మండల పరిధిలోనిఆకుపాములగ్రామంలో కందగట్ల సాంబయ్య అనే రైతు అంకూర్ కంపెనీకి చెందిన శ్రీ-101 వరి విత్తనాలను 20 ఎకరాలలో నాటారని ఇప్పుడిప్పుడే కొద్దిగా కంకులు వస్తున్నాయని తెలియజేయడంతో గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ గారితో, కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు పరిశీలించారు. నవంబర్ 15 లోపల నారుమడి వేసుకోవడం వల్ల వాతావరణంలో మార్పుల వలన ఇలా జరిగిందని, ప్రస్తుతం మూడో దఫా ఎకరానికి ఒక బస్తా చొప్పున యూరియా తో పాటుగా ఎకరానికి 25 కిలోల పొటాష్ కూడా వేసుకోవాలని సూచించారు. పొలంలో అగ్గి తెగులు గమనించడం జరిగింది ఈ దశలో అగ్గి తెగులు నివారించకపోతే మెడ విరుపు తెగులుగా మారి, పూర్తి కంకి విరిగిపోయి, పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లె అవకాశం ఉందికావున రైతులందరూ ముందస్తు గా అగ్గి తెగులుకి నివారణ చర్యలు అయిన ఐసోప్రోథయోలిన్ 300 ఎమ్మెల్ ఎం.ఎల్. లేదా కాసుగామైసిన్ 500ఎం.ఎల్. లేదా టేబ్యు కొనజోల్ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 80 గ్రాములు లేదా అజోక్సి స్ట్రోబిన్ ప్లస్ డైఫనో కొనజోల్ 200 ఎం.ఎల్.లేదా ట్రోఫీకోనజోల్ ం ట్రై సైక్లజోల్ 280 ఎం.ఎల్. లను ఎకరానికి పిచికారి చేయాలి అని, అలాగే అక్కడక్కడ మొగిపురుగు, ఆకుచుట్ట పురుగును కూడా గమనించడం జరిగింది. దీని నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60ఎం.ఎల్. పిచికారి చేయాలి అని తెలియజేయడం జరిగింది.

# హన్మకొండ, వరంగల్, కాజీపేట ఏరియా ప్రజలకి విజ్ఞప్తి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనుల లో భాగంగా హన్మకొండ లోని అలంకార్ సెంటర్ కి దగ్గర్లో ములుగు %శ% రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే దారిలో డ్రైనేజీ వాటర్ పోవడం కోసం మెయిన్ రోడ్ పై డ్రైన్ నిర్మించవలసి వచ్చింది. రెండు వైపులా వచ్చే, వెళ్లే వాహనాలను ఒక వైపు నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. కావున 3-2-2025 నుండి లారీలు,ఆర్టీసీ బస్సులు, రెడీమిక్స్ వాహనాలు, ట్రాక్టర్లు,మరియు ఇతర కమర్షియల్ వాహనాలను ములుగు %శ% రోడ్డు నుండి వేయి స్తంభాల గుడి మీదుగా అనుమతించబడవు. కనుక ఇట్టి వాహనాలు అన్ని ములుగు %శ% రోడ్డు నుండి పెద్దమ్మగడ్డ నుండి %ఖఖ% జంక్షన్ వైపు ప్రయాణించాలి. అలాగే హన్మకొండ బస్టాండ్ , నక్కలగుట్ట, కాజీపేట వైపు వెళ్ళవలసిన టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. వేయి స్తంభాలు గుడి నుండి అలంకార్ సెంటర్ వరకు, మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర మార్గాల రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వాహనదారులకు సూచించారు.

# గ్రిల్ ఛిల్ల్ ఐస్ క్రీమ్ ప్రారంభోత్సవంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో జే పిఎన్ రోడ్ లో ప్రసిద్ధ గ్రిల్ జిల్ ఐస్ క్రీమ్ షాపును ప్రారంభించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీహరిని సుమన్ శర్మ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్ శర్మ. హలాడీ రాజేష్. వంశీకృష్ణ. శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి

**దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు**

**హెూమం పూర్ణహుతి**

**శ్రీ జ్ఞాన సరస్వతి దేవి వేద దక్షిణామూర్తికి పుష్పార్చన**

**శాశ్వత నిత్య పూజల దాతలకు ఆత్మీయ సత్కారం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం గణపతి పూజ ,కలశ స్థాపన, మండపారాధనతో పాటు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి వేద దక్షిణామూర్తులకు పంచామృత అభిషేకం, హెూమ పూర్ణాహుతి కార్యక్రమంతో పాటు సామూహిక అక్షరాభ్యాసములు నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి వేద దక్షిణామూర్తికి పుష్పార్చన నిర్వహించగా నిత్య అన్నదాన శాశ్వతం నిత్య పూజలకు సహకరించిన దాతలకు ఆత్మీయ సన్మానాన్ని చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు ఇల్లెందుల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సరస్వతీ మాత పూజలు నిర్వహిస్తే సరస్వతీ కటాక్షం తో పాటు లక్ష్మీ కటాక్షమోక్షం కలుగుతుందని తెలిపారు. వైభవోపేతంగా నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్యన దేవాలయంలో వందలాదిగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్ కోశాధికారి కర్నాటి జనార్ధన్ దొడ్డి అశోక్ దొడ్డి వెంకటేశ్వర్లు పానుగంటి మల్లయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దేవేందర్ చీదర్ల వెంకటేశ్వర్లు సముద్రాల ప్రభాకర్ కొత్త సుబ్బారావు, జైపాల్ రెడ్డి, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, వనపర్తి మురళి జ్ఞానేశ్వర్, జాల నరసింహారెడ్డి పద్మా రెడ్డి కుంచకూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీవిద్యార్థిసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 03



మునగాల:తెలంగాణ రాష్ట్ర జనాభాలో ఇటీవల నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 50% రిజర్వేషన్లు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలొ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం దేశ రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న ఓబీసీలకు పెద్దపేట వేయాల్సిన అవసరం ప్రభుత్వాల మీద ఉందని అన్నారు ఆర్థికంగా వెనుకబాటుకు గురి అయిన బీసీ కులాలను ఇప్పటికైనా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వ పథకాలలో కూడా పెద్దపీట వేయాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగనన నివేదికను అసెంబ్లీలో ఆమోదించి తీర్మానం చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా రిజర్వేషన్ ఆమోదించి కేంద్ర ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను ప్రారంభించడం హర్షనీయమని ఆ కుల గణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తేనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘరాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**అధ్యంతం పాఠశాలలో సందడి చేసిన విద్యార్థిని విద్యార్థులు**

**ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా తరగతి గదిలో బోధన**

**ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ**

**ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా ముస్తాబైన చిన్నారులను చూసి తబ్బిబ్బి పోయిన తల్లిదండ్రులు**

**ప్రతి సంవత్సరం ఇదే తరహాలో స్వపరిపాలన దినోత్సవం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో స్వపరిపాలన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా, విద్యార్థిని విద్యార్థులు ముస్తాబై అచ్చం పాఠశాల ఉపాధ్యాయులుగా పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధన గావించారు. అధ్యంతం చిన్నారుల వస్త్రధారణ పలువురిని ఆకట్టుకుంది. చిన్నారులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా క్రీడా ఉపాధ్యాయులుగా నాన్ టీచింగ్ స్టాఫ్ గా ముస్తాబవడంతో తల్లిదండ్రులు చిన్నారులను చూసి మురిసిపోయారు. తరగతి గదిలో గణితం సాంఘిక సామాన్య ఇంగ్లీష్ పాఠాలను బోధిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చెన్నూరు లింగం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే తరహాలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారులు సైతం స్వయం పరిపాలన పై అవగాహన పెంపొందించుకు నేటు వంటి అవకాశం ఉంటుందని తెలుపరీ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో సామూహిక అక్షరాభ్యాసం



నాంపల్లి నీలగిరి వార్త ఫిబ్రవరి,03:

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థలు, మండలంలోని తుమ్మలపల్లి అంగన్వాడీ సెంటర్లో వసంత పంచమి సందర్భంగా సోమవారం సామూహిక అక్షరాభ్యాసం ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగిందీ. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి,వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారుల చేత పలక, బలపం పట్టించి అక్షరాభ్యాసం చేపట్టారు. చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్స్ వెంకటేశం, రాజేశ్వరి, అంగన్వాడి, గాంధీజీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం



గట్టుప్పల్, నీలగిరివార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 3:

వసంత పంచమి సందర్భంగా సోమవారం గట్టుపల్ మండలంలోని తేరటుపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా బడిలో చేరిన చిన్నారులకు అంగన్వాడి టీచర్లు ఉషారాణి,ప్రమీల చిన్నారులచే అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. చిన్నారులకు పలుకలను గిఫ్టుగా ఇచ్చారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు కట్ట సత్యవతి, బరిగల వనజ, వర్కాల స్వాతి, కట్ట జ్యోతి, పగిళ్ల సంధ్య, పగిళ్ల జ్యోతి, సుమతి, స్వప్న ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఎప్పుడూ అండగానే ఉంటా....

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం చేస్తా**

**రాష్ట్రానికే ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళు రోల్ మోడల్**

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3

రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఖమ్మం జిల్లా ఉండాలనేదే మా అభిమతం.

ఏ పద్ధతిలో మీకు ఇళ్ల స్థలాలు ఇస్తే భవిష్యత్తులో కూడా సమస్య రాకుండా ఉంటుందో అదే పద్ధతిలో ఇవ్వాలని మా ప్రయత్నం. కొంతమంది జోరీగ లాగా నా చెవిలో ఎన్ని చెప్పినా నేను పట్టించుకోలేదు. పట్టించుకోను కూడా.

నేను చెప్పే మాట ఒక్కటే. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు , లీగల్ ఇష్యూస్ రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేదే తమ అభిమతమని రాష్ట్ర రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం లో తనని కలిసిన జర్నలిస్టులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి, తాను ఇదే సంకల్పతో ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇద్దామని అనుకున్నామని , అదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని , దీంతో ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. జర్నలిస్టులలో పేద, బీద ,బలహీన వర్గాలకు చెందిన వారే ఉంటారని, మీరు చెల్లించే డబ్బులు తీసుకోవడం ప్రభుత్వానికి పెద్ద విషయమేమీ కాదని, అయితే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చేసిన తర్వాతే తీసుకుంటామని స్పష్టం చేశారు. అది కూడా ఎంతో దూరంలో లేదని, ఇప్పటికే ప్రభుత్వం ఓ కసరత్తు చేస్తుందని, ఖమ్మం జిల్లా నుంచే ఆ ప్రక్రియను మొదలు పెడతామని హామీ ఇచ్చారు. రెవెన్యూ , సమాచార శాఖలకు చెందిన మంత్రిగా ఇప్పటికే తనకు స్పష్టత ఉందని, అధికారులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఏ పద్ధతిలో చేస్తే జర్నలిస్టు సమాజానికి మేలు జరుగుతుందో , అదే పద్ధతిని అనుచరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి....కొంతమంది తన చెవిలో జోరీగ లాగా ఎన్ని చెప్పినా వినిపించుకోలేదని, భవిష్యత్తులో కూడా వినిపించుకోనని కుండ బద్దలుకొట్టారు. తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు జర్నలిస్టులో పక్షానే ఉంటామని మరో మారు స్పష్టం చేశారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసిన మంత్రి పొంగులేటి.. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని కొనసాగిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ముఖ్య నాయకులు , మూడు ప్రధాన సంఘాలు ఇంత పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతి కొద్ది రోజుల్లోనే శుభవార్త వింటారని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్ సంభాషణ జరిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై స్పష్టమైన విధివిధానాలను , ఒక రూట్ మ్యాప్ ను తయారు చేయాలని ఆదేశించారు. జర్నలిస్టు ప్రతినిధి బృందం వచ్చి కలుస్తుందని వారితో చర్చించి న్యాయపరమైన లాంటి చిక్కులు లేకుండా భవిష్యత్తులోనూ సమస్యలు రాకుండా ఉండే విధానాన్ని రూపొందించాలని సూచించారు. అనంతరం మూడు సంఘాల ప్రధాన నేతలతో కూడిన జర్నలిస్టు ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ నారాయణ, టి యు డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టి .డబ్ల్యు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ,ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు , ప్రధాన పత్రికల బ్యూరోలు నలజాల వెంకట్రావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, నమస్తే తెలంగాణ జిల్లా బ్యూరో మాటేటి వేణుగోపాలరావు,మనం పత్రిక బ్యూరో నామా పురుషోత్తం, సూర్య బ్యూరో సత్యనారాయణ, వార్త స్టాఫర్లు గుద్దేటి రమేష్ బాబు, మొయినుద్దీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా స్టాపర్లు టీవీ9 నారాయణ, ఎన్టీవీ భూపాల్, సాక్షి టీవీ మహేందర్, బిగ్ టీవీ భాస్కర్ , అమ్మ టీవీ ఉపేందర్ టౌన్ రిపోర్టర్లు, కెమెరామెన్ అసోసియేషన్ ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్లు , మహిళా జర్నలిస్టులు ఈశ్వరి, మధులత, జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సామాన్యులకు ఉపయోగం లేని, కార్పొరేట్లకు లాభం చేసే కేంద్ర బడ్జెట్

**సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు**

**సిపిఎం ఆధ్వర్యంలో నిరసనగా 2025 బడ్జెట్ పత్రాలు దగ్ధం**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్ వర్గాల వారికి మాత్రమే ఉపయోగపడుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల మరొక రకంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాసరావు, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, ఎం.వి.యస్ నారాయణ, డి సతీష్ కుమార్,



మురళీకృష్ణ, చాట్ల శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడే...సేవకుడై... ప్రజానాయకుడై నిలిచిన వేళ

- సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మెల్యే .తెల్లం...!!
- ఆపదలో ఆపద్బాంధవుడిగా నిలిచిన నైజం...!!
- క్షతగాత్రులకు తానే అండగా నిలుస్తూ వైద్యశాలకు తరలించిన సహణశీలి...!!
- ఎమ్మెల్యే సేవాతీరుపై ప్రశంసిస్తున్న ప్రజానీకం...!!



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం నియోజకవర్గం ఛత్తీస్'ఘడ్ ప్రాంతం నుండి చర్లవైపుగా వస్తున్న ఓ కుటుంబానికి ప్రమాదవశాత్తు చర్ల సరిహద్దుల్లో టూ-వీలర్%ఢ%మ్యాజిక్ ఎదురెదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, నియోజకవర్గ పర్యటన నిమిత్తం అటుగావెళుతున్న భద్రాచలం శాసనసభ్యులు వెంటనే తమ వాహనాలను ఆపి క్షతగాత్రుల ఆరోగ్యస్థితిగతులను పరిశీలించి, తన వ్యక్తిగత సహాయకుల%ళి%గన్ మెన్ల%రి% సహకారంతో దగ్గర్లోని సత్యనారాయణపురం ప్రభుత్వవైద్యశాలకు తరలించేక్రమంలో స్వయంగా క్షతగాత్రులను మోసుకుంటూ అంబులెన్స్'లో ఎక్కించేందుకు కృషిచేస్తూ, అభాగ్యులకు ఆసరాగా, మానవీయ సహాయకులుగా నిలిచిన ప్రజావైద్యులు...ప్రజాసేవకులు మన గౌరవ శాసనసభ్యులు డా|| " తెల్లం వెంకటరావు" ...

## వసంత పంచమి పర్వదిన సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో మహిళలు భక్తి శ్రద్ధలతో శ్రీ కైలాసగిరి వ్రతం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం వసంత పంచమి సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం ఆకారపు వారి జేపీఎన్ రోడ్ లో శ్రీ కైలాసగిరి వ్రతం చేసుకుంటే మంచిదని దీని వలన ఆడవారి సౌభాగ్యం వారి కుటుంబం బాగుండాలని అలాగే పసుపు కుంకుమ తీసుకున్న వారి కుటుంబం బాగుండాలని 30 మంది మహిళలు వ్రతం చేసుకొని ఒక్కొక్కరూ 108 పసుపు బొట్లను ఈ పసుపు బొట్టులో పసుపు కుంకుమ అద్దం దువ్వెన జాకెట్టు ముక్కలు పండ్లు సెనగలు, గాజులు తమలపాకులు ఒక్కపొడి కలిపి సుమారుగా 600 మంది ముత్తైదులకు ఇవ్వడం జరిగినది వారి ఆశీర్వాదం చేశారు కైలాసగిరి అమ్మవారి దర్శనం చేసుకొని వారి భర్తలకు పాద పూజ చేసుకొని ఆ తర్వాత మౌనవ్రతం వీడి గిరి మాత భజనలు తర్వాత ప్రసాదం తీసుకొని ముగిసినది దీనిలో పాల్గొన్న వారి గందె కల్పన గందె వింధ్యరాణి ఆకారపు స్వాతి ముద్దారపు సుభాషిని ఆకారపు సరిత అయితే జానీ పల్లె రా చైతన్య పోకల జ్యోతి కాసం ధనలక్ష్మి కొండకలు ఉష గదే హారిక సోమజ్యోతి బజారి విధ్య కాసం వాసంత గోరాల ఆరిత యాసిని మధులిక కాసం చిత్ర

గందే కల్పనా మాట్లాడుతూ ఇలాంటి రతాలు చేసుకుంటూ ఎన్నో పూజలు చేస్తూ దేశం బాగుండాలని మన రాష్ట్రం బాగుండాలని అందరి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటూ గందే కల్పన నవీన్

## సామూహిక అష్టలక్ష్మి పూజ కార్యక్రమలు






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని 27వ డివిజన్ పరిధిలో గల ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట దేవస్థానం లో రథసప్తమి వేడుకల సందర్భంగా మంగళవారం ఆలయం ఆవరణలోని గుట్ట మెట్ల ప్రవేశ ప్రాంగణం ముందు సామూహిక అష్టలక్ష్మి పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో వై రత్నాకర్ రెడ్డి,రథసారథులు ముదిరాజ్, దేవాలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి ప్రకటన విడుదల చేశారు.

## 12 రోజులపాటు రైల్వేగేటు మూసివేత

కారేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

కారేపల్లి మండలం గేటు రేలకాయలపల్లి ఫైల్ తండా గ్రామపంచా యతీల్లో రైల్వే గేటును 12 రోజులపాటు మూసివేస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు మరమ్మతుల దృష్ట్యా ఈనెల 4 నుంచి 15 వరకు రైల్వే గేట్ ట్రాక్ వర్క్ జరుగుతుంది వాహనాలు రాకపోకలు నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు వాహన చోదకులు ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి: జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ

**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3

జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి



25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్. నారాయణ, టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి, మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య, విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3

జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం, ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.



పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని, ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు.

మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు, సంపత్ కుమార్, నర్సింహా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి నిధులు కేటాయించడంలో కేంద్రం విఫలం

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం ఢిల్లీలో సీమపురి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి రాజేష్ లీలోటియా తరపున నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ గా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రచారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ ఢిల్లీ పై చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని అయినటువంటి ఢిల్లీకి నిధులు కేటాయించడంలో మరియు ప్రత్యేక నిధులు ఇవ్వకుండా చూడడం దౌర్భాగ్యం ఢిల్లీ ప్రజలను డెవలప్మెంట్ కు నోచుకోకుండా చేస్తున్నారని బిజెపి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఎలక్షన్ ఉన్నప్పటికీ కూడా రాజధాని అయినటువంటి ఢిల్లీకి ప్రత్యేక నిధులు ఇవ్వట్లేదు అంటే ఢిల్లీ మీద ఎంత ప్రేమ ఉందో ఢిల్లీ ప్రజలు తెలుసుకోవాలని రామకృష్ణ అన్నారు. బిజెపి కుల మతాల మధ్యలో చిచ్చులు పెడుతూ మోసపూరిత రాజకీయాన్ని నడుపుతూ పబ్బం గడుపుతున్నారని బీజేపీ ప్రజలకు ఏం చేసింది లేదని పేదప్రజలను పట్టిపీడిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న పేద ప్రజల వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు మోసపోతున్నారని వారు తెలియజేశారు రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే కొట్టు నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు ప్రచారంలో ప్రతి ఒక్కరూ



సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారంటూ డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు ప్రస్తుత సీఎం ఢిల్లీని సర్వం ముంచుతున్నారని వారిని సీఎంగా ఎంచుకున్నందుకు వారు ఏం చేసింది లేదని చెప్తున్నారు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టే విధంగా ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారని, కర్ణాటక తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఎలా పట్టం కట్టారో ,ఢిల్లీ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి అదే విధంగా పట్టం కట్టే లాగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పై ప్రేమ ఆదరణ చూపుతున్నారని డాక్టర్ రామ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పర్తి శ్రీధర్ వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ వున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తాము

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు



ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య, పార్ధసారధి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్,శ్రీనివాస్,శ్రీధర్ పాల్గోన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే కోరం కనుకయ్య అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నిరసనగా ఇల్లందులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల అభ్యున్నతికి కొరకు కాదని ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా గౌరవించకుండా మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఈ ప్రాంతాన్ని వెనుకబాటుతనానికి చేరువ చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణలోని బిజెపి ఎంపీలు తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణతో పాటు దేశంలో జరిగే అన్ని ఎన్నికల్లో మోడీ సర్కార్ కు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి



మంత్రుల ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూయ, మాజీ వార్డ్ కౌన్సిలర్ అంకపాక నవీన్, వారా రవి, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి బోళ్ళ సూర్యం శ్రీనివాస్, పడిదల నవీన్ పెద్దినేని హరినాథ్ బాబు, పింగళి నరేష్, ఉల్లంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్న వితరణ కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ ప్రాంతంలో సోమవారం బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన దాత గోనె రాంప్రసాద్ ఆధ్వర్యంలో బొడ్రాయి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వందలాది మందికి మహా అన్నదానాన్ని నిర్వహించారు. అదేవిధంగా బొడ్రాయి దేవతలకు గణపతి హెూమం పుణ్యాహవాచనము కార్యక్రమాలను పలువురు దంపతులు నిర్వహించారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**

**బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం**

**ప్రజల నుండి వినతుల స్వీకరణ.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా...

1.ఇంజనీరింగ్....12
2.హెల్త్ %ఢ% సానిటేషన్.....09
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...08
4.టౌన్ ప్లానింగ్....30
5.మంచినీటి సరఫరా.......04
6.హార్టికల్చర్....01

మొత్తం = 64

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా అక్షరాభ్యాసం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అత్యంత వైభవంగా నిర్వహించినారు. మాఘసుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 82 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో అక్షరభ్యాసం చేయించుకున్నారు. అమ్మవారికి అభిషేకము సరస్వతి హోమం ఘనంగా నిర్వహించినారు. సుమారుగా 500 మంది పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు అతిథులను పిల్లల తల్లిదండ్రులు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక ప్రముక్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ సైక్షనిక ప్రముక్ శ్రీ వాసవి, హైదరాబాద్ భాస్కర్ రావు, సిటీ కేబుల్ కోడూరు సత్యనారాయణ,మువ్వా తనయంతి, వరలక్ష్మి చైర్మన్ పౌల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, కమలా రాజశేఖర్, అన్నపూర్ణ, లలిత, రాజ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా రమాదేవి ఎంఈఓ, ఆవుల సుబ్బారావు, ఎం,గీత తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

**గుంటుపల్లి .శ్రీనివాసరావు, కార్యదర్శి. బుల్లెట్ శ్రీనివాసులును మరియు ఇతర జిల్లా కార్య ఉన్నవర్గాన్ని సిపిఓ కార్యాలయ ఎంపీ ఎస్ ఓ లు మర్యాదపూర్వకంగా కలిసి**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3

అధ్యక్ష కార్యదర్శులను పూల బోకే మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు .అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎంపీఎస్వోలకు మరియు ఉద్యోగులకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు సంఘం చేసే ప్రతి కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు. సన్మానించిన వారిలో ఎంపీఎస్వోలు నాగేశ్వరరావు, సుమన్, తిరుపతి, సైదులు తో పాటు టిఎన్ న్యూస్ జిల్లా నాయకులు బి .శ్రీధర్ సింగ్, పెద్దినేని .రాధాకృష్ణ ,కరణ్ సింగ్, ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు, అస్లాం ఈ డి .సత్యనారాయణ ,ముఖిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీజేపీ నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లీ ఆరూరి వెంకటమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3:



సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర, పనితీరు ప్రముఖమైనదని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారి కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో పాత్రికేయులు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడంలో పాత్రికేయులు కీలకం కావాలన్నారు. పత్రికా విలేకరుల అభివృద్ధికి ఆర్యవైశ్య మహాసభ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కు వారి కార్యవర్గానికి ఆర్యవైశ్య మహాసభ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, నరేంద్రుల అను, పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్,యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, తాటిపల్లి సుబ్బారావు, మేడా రాకేష్, ఓరుగంటి పవన్, సైఫా సాత్విక్, బోనగిరి రవికిరణ్, సత్య ఒదర్, నాగరాజు, జయశంకర్, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, పసుపుల పుల్లారావు, దివ్వెల నాగేశ్వరరావు, భోనగిరి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం**

**స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది**

**రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పాలసీ రూపొందించే పనిలో ఉన్నాం**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 3 :

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన, మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు, సొసైటీ ప్రతినిదుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది.

రాష్ట్ర వ్యాప్త పాలసీతో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అంశంను కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని, వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

# శ్రీరమానుజ ట్రస్ట్ వారి క్యాలండర్ ఆవిష్కరణ

**6 లక్షలు చేరుకున్న రామానుజ పొదుపు సంస్థ**

వర్ధన్నపేట నీలగిరి వార్త.

స్థానిక వర్ధన్న పేట డివిజన్ ఇల్లంద గ్రామం ఎస్పీ. భార్గవ్ కార్యదర్శి స్వగృహంలో ఏర్పాటు చేసిన వర్ధన్న పేట చాత్తద శ్రీవైష్ణవ డివిజన్ శాఖ అధ్యక్షులు ఎస్పీ. శేషగిరి స్వామి గౌరవ అధ్యక్షులు పరవస్తు.కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా గౌ.అధ్యక్ష ప్రతినిధి దాస్యం.రంగనాథస్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు, కార్యక్రమంలో కుటుంబాల యోగక్షేమాలు శ్రీ కరుణాకర్ చెప్పి విశృత స్థాయి చర్చలు జరిగాయి కార్యవర్గ బృందం చర్చించిన ఆనంతరం, గత 2 సంవత్సరాల నుండి ప్రారంభమైన శ్రీ రామానుజ పొదుపు సంస్థ జమ లెక్కలు 6 లక్షలు పైన, ప్రస్తుత లాభలు రు.65000/- వేల రూపాయలు ఉన్నాయని ఆడిట్ వివరించారు ఆర్థిక%శీ%గా వెనుకబడిన వారికి తొడ్పాటు వుండే విధంగా డబ్బులు ఆదా చేసుకోవాలని వార్షిక వివరాలు బాధ్యులు శేషగిరి స్వామి చెప్పారు, కార్యక్రమంలో ముమ్మందుగా జిల్లా గౌ.అధ్యక్ష ప్రతినిధి దాస్యం.రంగనాథస్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ రామానుజ ఫిలసా ఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి 2025 కాలమానిని



ప్రతి ఇంటికి ఒక్కటి చోప్పున అందజేసీనారు ట్రస్ట్ చైర్మన్ శ్రీ మాచవరం.వెంకటేశ్వర్లు గారు తెలంగాణ రాష్ట్రములో జిల్లాల స్థాయి క్యాలండర్ పంపిణి చేసారాణి అట్లాగే ట్రస్ట్ ఆర్థికంగా దేశ విదేశాల నుండి నిధులు పెంచుకు%శీ%టు సేకరిస్తూ అవసరమున్న వారికీ మేము న్నాము అని నిరంతర ప్రక్రియగా చేయూతనందిస్తూ వారి కార్యవర్గం ముందుకు వేలుతున్నారని చెప్పారు, ఆనంతరం అన్న ప్రసాదముతో సభ ముగిసింది కార్యవర్గం ఎస్పీ. భార్గవ్ భరద్వాజ,తాడూరి. వెంకటేశ్వర్లు, ఎస్పీ. ప్రవీణ్ శ్రీముఖి, సుజాత, వినయ్, ఎస్పీ. సంపత్, కుమార్ మాలతీ, తొర్రుర్ నుండి తిరుణహరి. శ్రీనివాస్ స్వామి, కళావతి నర్సంపేట నుండి తిరుక్కోవలూరి శేషగిరి, దాస్యం.సంధ్యసురేష్, శారద తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పేదలకు మొండి చేయి

**సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్ కుమార్**

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 3:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులకు లాభం చేకూరేలా ఉందని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జగదాంబ సెంటర్ వద్ద కేంద్ర బడ్జెట్ పై నిరసనగా ఖాళీ ప్లేట్లను ప్రదర్శిస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పేదలకు ఎలాంటి లాభం చేకూరేలా లేదని పెట్టుబడిదారులకు అనుకూలంగా పేదలను మరింత పేదలుగా మార్చే విధంగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజానీకం ను, కార్మిక, కర్షకులను పూర్తిగా విస్మరించిందని కనీసం ఉ




పాధి హామీ పథకం ఊసే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళురి కృష్ణ, మన్యం మోహన్ రావు, లక్ష్మీ, సర్వన్, నాగరాజు సత్యనారాయణ కోరి, వజ్జ సురేష్, మైముద తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం

భద్రాచలం నీలగిరి వార్త :

బిజెపి భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సెంటర్ పట్టణ కేంద్రలో మన ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా జరిగిన సభలో బిజెపి నూతన భద్రాచలం మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మన దేశ బడ్జెట్ లో మిడిల్ క్లాస్ వ్యాపారస్తులకు, మిడిల్ క్లాస్ ఉద్యోగస్తులకు 12 లక్షలు వరకూ టాక్స్ (పన్ను )మినహాయింపు చేయటం వలన దేశమంతా ప్రజలు చాలా సంతోషంగా, ఆనందంగా అభినందనలు వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు.భారతదేశ ప్రథమ పౌరురాలైన మనదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ని కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలు రాష్ట్రపతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్లో బడ్జెట్ సందర్భంగా ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ, పూర్ లేడీ అని, తనయుడు రాహుల్ గాంధీ బోరింగ్ ప్పీస్ అని



అవమానించడం ఆదివాసీ సమాజాన్ని అవమాన పర్చటమే అని అన్నారు. పార్టీలు వేరైనా వారు ఈ దేశానికి ప్రథమ పౌరురాలు వారిని గౌరవించడం అందరి బాధ్యత అని వారు హితవు బోధించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజాధర్మా, బిజెపి సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, కేశవులు ,సుదర్శన్, శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు కిరణ్, సత్యనారాయణ,బిజేవైఎమ్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య మాదిగ ఏకగ్రీవఎన్నిక



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 03

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు: గద్దల అశోక్ మాదిగ,ఆధ్వర్యంలోనూతనకార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, హాజరై మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ఏ పిలుపు ఇచ్చిన తప్పకుండా హాజరై ఉద్యమంలో భాగస్వాములు కావాలనివారుఈసందర్భంగా కోరారు, గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య, గౌరవసలహాదారులుగా: కుడుముల వీరయ్య పెద్దమాదిగ, సిర్రా శ్రీను,కుడుముల బిక్షం, పాతకోట్ల లింగయ్య, కుంభజడ చిన్న వీరస్వామి,మునగలేటి తిరపయ్య, ఉపాధ్యక్షులుగా: సిరా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా: మునగలేటి నవీన్, ఉపాధ్యక్షులుగా: మంద రాజేష్, గద్దల శ్రీకాంత్, కార్యదర్శిగా: మునగలేటి నాగేష్,సహాయ కార్యదర్శిగా: పడిసిరి నరసింహారావు, సంయుక్త కార్యదర్శిగా: ఉప్పరి సందీప్, కార్యదర్శిగా: సిర్ర వెంకటేశ్వర్లు, కోశాధికారిగా: పాతకోట్ల విక్రమ్, లనుఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, సిర్ర అంజి, బొడ్డుపల్లి మైసయ్య, సోమపంగు రాములు, పాతకోట్ల నరేష్, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల లక్ష్మీనారాయణ, మునగలేటి వెంకటేష, తదితరులు పాల్గొన్నారు,

# హంస వాహనంపై ఊరేగిన శ్రీవారు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ బట్టల బజారులోని బాలానగర శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా 3వ రోజు సోమవారం ఉదయం సుప్రభాత సేవ, హంస వాహనంపై స్వామివారు నగర పురవీధుల్లో విహరించారు. మూలమంత్ర హవనము, సుదర్శన నారసింహ ఇష్టి తదనంతరం పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి "కవి శ్రేష్ఠ అవార్డు గ్రహీత వేణుగోపాల రాజుచే కీ.శే.ఎమ్మెస్ రామారావు రచించి గానం చేసిన శ్రీ సుందరాకాండ పారాయణము", పుర వీధుల్లో స్వామివారు "అశ్వ వాహన సేవ"పై విహరించారు. వాహన సేవ తిరిగి ఆలయానికి చేరుకున్న అనంతరం తీర్థ ప్రసాద గోష్టి గావించారు. సేవా సమితుల సభ్యులు, భక్తులు అధిక సంఖ్య పాల్గొన్నారని ఆలయ ఈఓ ఎలపాటి రత్నాకర రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను పరామర్శించిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు



బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి యొక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన బీజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం నీలగిరి వార్త :

భద్రాచలం నియోజకవర్గందుమ్ముగూడెం మండలంలో ఎన్నో ఏళ్లగా వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి 23వ జాతర మహోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని మొదటి రోజు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,పట్టణ ప్రముఖులు తాళ్లూరి పంచాక్షరియ్యులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...